

సైబరాబాద్ పరిధిలో.. ఉద్యోగ విరమణ పొందిన అధికారులతో సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి, జాయింట్ సీపీ ట్రాఫిక్ డి.జోయల్ డేవిస్ తదితరులు



హైదరాబాద్ కమిషనరేట్‌లో ఉద్యోగ విరమణ పొందిన పోలీసులను సత్కరిస్తున్న ఉన్నతాధికారులు

ట్రై కమిషనరేట్లలో సిబ్బంది ఉద్యోగ విరమణ

ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికిన ఉన్నతాధికారులు

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): నగరంలోని ట్రై కమిషనరేట్లలో రిటైర్డ్ అయిన పోలీసు అధికారులకు సిబ్బందికి ఉన్నతాధికారులు ఘనంగా వీడ్కోలు పలికారు. సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 13 మంది అధికారులకు ఇన్‌చార్జ్ సీపీ విక్రంసింగ్‌మాన్ వీడ్కోలు పలికారు. కమాండ్ కంట్రోల్‌రూమ్‌లో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో వీరిని ఘనంగా పత్కరించారు. సుదీర్ఘకాలం పాటు సేవలందించిన అందరూ కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో చీఫ్ అడ్మిన్ అధికారి పి.శ్రీనివాస్‌రెడ్డి, పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు ఎన్ శంకర్ రెడ్డితోపాటు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

రాచకొండలో...

రాచకొండ పోలీస్ కమిషనరేట్‌లో ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ కంట్రోల్ రూమ్ ఎస్ఐ ఆర్.లచ్చిరాం, స్వచ్ఛంద ఉద్యోగవిరమణ చేసిన ఉప్పల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ హెడ్‌కానిస్టేబుల్ జి.కృష్ణను సీపీ సుధీర్ బాబు, ఎల్బీనగర్‌లోని రాచకొండక్యాంపు కార్యాలయంలో సన్మానించారు. ఇన్ని రోజులు పోలీసుశాఖలో సమర్థవంతంగా క్రమశిక్షణతో పనిచేసి సేవలు అందించినందుకు అభినందించారు. ఈ కార్యక్రమములో డీసీపీ అడ్మిన్ ఇందిర, డీసీపీ ఎల్బీనగర్ ప్రవీణ్‌కుమార్ ఐపీఎస్, డీసీపీ సైబర్ క్రైమ్ నాగలక్ష్మి, ఎస్టేట్ ఆఫీసర్ ఆర్ఐ నాయుడు, పోలీస్అధికారుల సంఘం అధ్యక్షులు సీహెచ్ భద్రారెడ్డి, కృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రాచకొండ కమిషనరేట్‌లో సన్మానం చేస్తున్న పోలీసు ఉన్నతాధికారులు

సైబరాబాద్ పరిధిలో..

హైదరాబాద్‌సిటీ, డిసెంబర్ 31 (ఆంధ్రజ్యోతి): శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులది ఎంతో కీలకమైన పాత్ర అని, ఉద్యోగ విరమణ తర్వాత కుటుంబ సభ్యులతో ప్రశాంతమైన జీవితాన్ని గడపాలని సైబారాబాద్ సీపీ అవినాష్ మహంతి అన్నారు. మంగళవారం కమిషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ పొందిన ఇద్దరు అధికారులను సన్మానించి, వీడ్కోలు పలికారు. మాదాపూర్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ షేక్‌ఇక్బాల్, సీఎఆర్ ప్రధాన కార్యాలయంలో ఏఆర్‌హెచ్‌సీ కె.బాయ్య ఉద్యోగ విరమణ పొందారు. వారిని కమిషనర్ ప్రత్యేకంగా అభినందించి, వారి సేవలను కొనియాడారు. వారికి పెన్షన్ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సీపీ ట్రాఫిక్ డి.జోయల్‌డేవిస్, ఏడీసీపీ అడ్మిన్ రవిచంద్రన్ రెడ్డి, సీఎఆర్ కేంద్ర కార్యాలయం ఏడీసీపీ షమీర్, ఎస్టేట్ ఆఫీసర్ హిమకర్, సీఏఓలు గీత, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.



మన్మోహన్‌సింగ్ చిత్ర పటానికి నివాళ్లు అర్పిస్తున్న మార్కెట్ కమిటీ సభ్యులు

దేశం గొప్ప మేధావిని కోల్పోయింది

అబ్దుల్లాపూర్‌మెట్, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): దేశం గొప్ప మేధావిని కోల్పోయిందని గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్‌రెడ్డి అన్నారు. మంగళవారం మార్కెట్ కమిటీ కార్యాలయంలో భారత మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి ఆయన పాలకవర్గం సభ్యులతో కలిసి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ బాస్కరచారి, డైరక్టర్లు, జైపాల్‌రెడ్డి, అంజయ్య తదితరులు పాల్గొన్నారు

సీబీఎఫ్‌సీ అడ్వకేట్ ప్యానల్ సభ్యురాలిగా వీణ



వనస్థలిపురం: సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సీబీఎఫ్‌సీ) అడ్వకేట్ ప్యానల్ సభ్యురాలిగా వనస్థలిపురానికి చెందిన వరకాల వీణ నియామకం అయ్యారు. ఈ సందర్భంగా వీణ మాట్లాడుతూ కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ నిర్వహించిన కార్యక్రమంలో ప్యానల్ సభ్యురాలిగా నియామకం అవడం హర్షణీయమన్నారు. సమాజంలోని అణగారిన వర్గాలశ్రేయస్సుకు తన వంతు సహాయ, సహకారాలు అందజేస్తానని ఆమె పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం వీణను అడ్వకేట్లు, కాలనీవాసులు ఘనంగా సన్మానించారు.

మనుమయ సంఘం అధ్యక్షుడిగా వెంకటాచారి



ఎల్బీనగర్, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): మనుమయ సంఘం ఎల్బీనగర్ నియోజకవర్గ అధ్యక్షుడిగా పడకంటి వెంకటాచారి, ప్రధానకార్యదర్శిగా రాయబండి శంకరాచారి నియమితులయ్యారు. రంగారెడ్డి జిల్లా విశ్వకర్మ మనుమయ సంఘం అధ్యక్షుడు ఆదిమూల వెంకటాచారి, ప్రధాన కార్యదర్శి బొల్లోజు శ్రీనివాసచారి మంగళవారం నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా పడకంటి వెంకటాచారి మాట్లాడుతూ విశ్వకర్మ మనుమయ సంఘం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామన్నారు. తమ నియామకానికి సహకరించిన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుంకోజు కృష్ణమాచారి, జిల్లా అధ్యక్షుడు ఆదిమూల వెంకటాచారి, కమిటీ ప్రతినిధులు, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

'శివారు కాలనీల సమస్యలను పరిష్కరిస్తాం'

వనస్థలిపురం, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి సహకారంతో శివారు కాలనీల సమస్యలను పరిష్కరిస్తామని బీఆర్ఎస్ బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ అధ్యక్షుడు కటికరెడ్డి అరవింద్ రెడ్డి అన్నారు. మంగళవారం బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ శివారు కాలనీల్లో అరవింద్ రెడ్డి పాదయాత్ర నిర్వహించి కాలనీవాసుల్లో సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గాయిత్రీనగర్ ఫేస్-4 అధ్యక్షుడు గౌరిశెట్టి మనోజ్ కుమార్, పాపిరెడ్డి కాలనీ అధ్యక్షుడు శ్రీశైలం, రాజుగౌడ్, కృష్ణ, లక్ష్మీపతి తదితరులు పాల్గొన్నారు.

'ఆకుల రమేష్ ఆశయ సాధనకు కృషి చేయాలి'

ఎల్బీనగర్, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): దివంగత మాజీ మున్సిపల్ చైర్మన్ ఆకుల రమేష్‌గౌడ్ ఆశయ సాధనకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి పిలుపునిచ్చారు. ఎల్బీనగర్ మున్సిపల్ మాజీ చైర్మన్ దివంగత ఆకుల రమేష్‌గౌడ్ వర్ధంతి సందర్భంగా లింగోజిగూడ డివిజన్‌లోని లిబర్టీ చౌరస్తాలో రమేష్‌గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బీజేపీ నాయకులు ఆకుల అఖిల్‌గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీజేపీ కన్వీనర్ కొత్త రవీందర్‌గౌడ్, రాష్ట్ర కార్యవర్గసభ్యులు కళ్లెం రవీందర్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు విజయభాస్కర్, గుండా కిరణ్, భోస్లే శ్రీనివాస్, రామ్మోహన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



విజయవాడ రహదారిపైన వాహనాలను తనిఖీ చేస్తున్న ఏసీపి కాశీరెడ్డి

న్యూ ఇయర్ వేళ వాహన తనిఖీలు

అబ్దుల్లాపూర్‌మెట్, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): కొత్త సంవత్సరం వేడుకలను పురస్కరించుకుని హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసులు హయత్‌నగర్ నుంచి బాటసింగారం వరకు గట్టి నిఘాను ఏర్పాటుచేశారు. నగరానికి గంజాయి, మత్తు పదార్థాలు స్మగ్లింగ్ కాకుండా మంగళవారం సాయంత్రం అబ్దుల్లాపూర్‌మెట్‌లోని రామోజీ ఫిల్మ్‌సిటీ గేటు ముందుర, ఔటర్ రింగురోడ్డు వద్ద వాహన తనిఖీలు చేపట్టారు. ఇతర రాష్ట్రాల నుంచి వస్తున్న అన్ని వాహనాలను పోలీసులు తనిఖీ చేశారు. కార్యక్రమంలో వనస్థలిపురం ఏసీపీ కాశీరెడ్డి, హయత్‌నగర్ సీఐ నాగరాజు, అబ్దుల్లాపూర్‌మెట్ సీఐ అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అత్యాచారం కేసులో నిందితుడికి 20 ఏళ్ల జైలు

రూ.25 వేల జరిమానా, రూ.5 లక్షల నష్టపరిహారం

రంగారెడ్డి కోర్టు, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): బాలికపై లైంగిక దాడికి పాల్పడిన నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, జరిమానాతో పాటు బాధితురాలికి నష్టపరిహారం చెల్లించాలని పోక్సో కోర్టు తీర్పు ఇచ్చింది. స్పెషల్ పీపీ సునీత బర్ల కథనం ప్రకారం బాలికను ప్రేమ పేరుతో అపహరించి, లైంగిక దాడికి పాల్పడిన నిందితుడు వరికుప్పల మహేష్‌పై కేసు నమోదైంది. సాక్ష్యాధారాలతో పోలీసులు కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. సాక్షులను విచారించిన పోక్సో కోర్టు న్యాయమూర్తి ఎంకే పద్మావతి నిందితుడికి 20 ఏళ్ల శిక్ష, రూ.25 వేలు జరిమానాతో పాటు బాధితురాలికి రూ.5లక్షలు నష్టపరిహారం చెల్లించాలని తీర్పు ఇచ్చారు.

బాలుడి హత్య కేసులో మహిళకు జీవితఖైదు

రంగారెడ్డి కోర్టు, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): బాలుడిని హత్యచేసిన నిందితురాలికి జీవిత ఖైదుతో పాటు జరిమానా విధిస్తూ రంగారెడ్డి జిల్లా 13వ అదనపు కోర్టు న్యాయమూర్తి తీర్పు చెప్పారు. పీపీ జ్యోతిరెడ్డి కథనం ప్రకారం...వరుసకు మరదలు కుమారుడి(2) గొంతు నులిమి ప్లాస్టిక్ నీటి ట్యాంకులో పడేసి హతమార్చిన శ్వేతపై అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. పోలీసులు సాక్ష్యాధారాలతో సహా కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. సాక్షులను విచారించిన 13వ అదనపు జిల్లా న్యాయమూర్తి నిందితురాలికి జీవిత ఖైదుతోపాటు రూ.10వేలు జరిమానా విధించారు.

యువతి అదృశ్యం



ఎర్ర శాలిని

హయత్‌నగర్, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): డ్యూటీకి వెళుతున్నానని ఇంట్లో చెప్పి వెళ్లిన యువతి అదృశ్యమైంది. ఈ సంఘటన హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం... హయత్‌నగర్‌కు చెందిన ఎర్ర కృష్ణ కూతురు ఎర్ర శాలిని(26) వనస్థలిపురంలోని సిద్ధార్థ పీజీ కళాశాలలో రిసెప్షనిస్టుగా పనిచేస్తోంది. రోజు మాదిరిగానే సోమవారం ఉదయం 9 గంటలకు డ్యూటీకి వెలుతున్నానని ఇంట్లో చెప్పి వెళ్లింది. సాయంత్రం శాలిని ఇంటికి రాక పోవడంతో కుటుంబ సభ్యులు ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ వచ్చింది. దీంతో కుటుంబ సభ్యులు తెలిసిన బంధువుల వద్ద, స్నేహితుల వద్ద వెతికినా ఆమె ఆచూకీ లభించలేదు. దీంతో మంగళవారం సాయంత్రం తండ్రి కృష్ణ హయత్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

10,684

2024లో డెకాయ్ ఆపరేషన్స్

- కేసులు 217, ఈ పెట్టీ కేసులు 1107
- మహిళలకు 680 అవగాహన కార్యక్రమాలు
- నిర్వహించిన రాచకొండ షీటీమ్స్

హైదరాబాద్‌సిటీ, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): మహిళల భద్రతకు పెద్దపీట వేసిన రాచకొండ సీపీ సుధీర్‌బాబు ఆదేశాల మేరకు వరుస డెకాయ్ ఆపరేషన్లతో షీటీమ్ పోలీసుల పోకిరీలకు దడపుట్టిస్తున్నారు. బాధితులు స్వయంగా వచ్చినా, ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేసినా వెంటనే రంగంలోకి దిగి, అండగా నిలుస్తున్నారు. మహిళలను వేధిస్తున్న వారిని గుర్తించి, తీవ్రతను బట్టి ఈ పెట్టీ కేసులతోపాటు క్రిమినల్ కేసులు కూడా నమోదు చేస్తున్నారు. మైనర్లకు, మొదటి సారిపట్టుబడ్డ వారికి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహిస్తూ మళ్లీ ఇలాంటి తప్పులు చేయకుండా కట్టడి చేసే ప్రయత్నం చేస్తున్నారు. తీవ్రమైన నేరాలకు పాల్పడిన వారిని అరెస్ట్‌చేసి, కోర్టులో శిక్షలు పడేలా కృషి చేస్తున్నారు. ఇదే కాకుండా కమిషనరేట్ పరిధిలో పోకిరీల బెడద ఎక్కువగా ఉండే స్కూళ్లు, కాలేజీలు, మాల్స్, మార్కెట్ల వంటి 271 హాట్‌స్పాట్‌లను గుర్తించి, ఆయా ప్రాంతాల్లో డెకాయ్ ఆపరేషన్లు నిర్వహిస్తున్నారు. 2024లో కమిషనరేట్ వ్యాప్తంగా 851 ఫిర్యాదులు అందాయి. వాటిలో ఆన్‌లైన్‌లో 682 ఫిర్యాదులు కాగా 169 మంది లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఇవి కాకుండా 10,684 డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించిన రాచకొండ షీటీమ్స్ 27 క్రిమినల్ కేసులు 1107 ఈ పెట్టీ కేసులు నమోదు చేసింది, అంతే కాకుండా 1495 మందికి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ ఏడాది మొత్తంలో 2,819 మంది పోకిరీలు పట్టుబడగా వారిలో 1,192 మైనర్లు ఉన్నారు. వేధింపుల గురించి అవగాహన కలిగేలా మహిళలకు ఈ ఏడాదిలో 1680 అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేసి, 4,20,000 మంది మహిళలకు తమ హక్కులపై అవగాహన కల్పించామని ఉమెన్ సేఫ్టీ డీసీపీ ఉషారాణి తెలిపారు. మహిళలకు ఎలాంటి వేధింపులు ఎదురైనా, లేదా వేధింపులు జరిగినట్లు గుర్తించినా 8712662111 వాట్సప్ నెంబర్ లేదా డయల్ 100కు చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు.

RACHAKONDA POLICE SHE TEAM WITH YOU FOR YOU

సెల్‌ఫోన్ దొంగల ముఠా అరెస్టు

- 8 మంది నిందితులకు బేడీలు
- రూ.3లక్షల సొత్తు స్వాధీనం

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): రాచకొండ, హైదరాబాద్ కమిషనరేట్స్ పరిధిలోని పలు ప్రాంతాల్లో సెల్‌ఫోన్‌లు సహా.. ఇతర దోపిడీలు, దొంగతనాలకు పాల్పడుతున్న ముఠా ఆటకట్టించారు సౌత్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు. ఆరుగురు నిందితులను, ఇద్దరు రిసీవర్స్ మొత్తం ఎనిమిది మందిని అరెస్టు చేశారు. వారి నుంచి రూ.3లక్షల విలువైన సొత్తు స్వాధీనం చేసుకున్నారు. టాస్క్‌ఫోర్స్ అడిషనల్ డీసీపీ అందె శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం... హుస్సేనీ ఆలం, ఐస్ సదన్ పోలీస్ పరిధిలో వరుస సెల్‌ఫోన్‌చోరీలు జరుగుతున్నట్లు ఫిర్యాదులు అందాయి. దాంతో ఇన్‌స్పెక్టర్ రాఘవేంద్ర ఆధ్వర్యంలో సౌత్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు రంగంలోకి దిగారు. టెక్నికల్ ఎవిడెన్స్‌తో నిఘా పెట్టి నిందితుల ముఠాను పట్టుకున్నారు. షాహిన్‌నగర్‌కు చెందిన ఎండీ అబ్బాస్‌అలీ అలియాస్ చోర్ అబ్బాస్‌కు 60 ఏళ్లు. ఇతడు 35 ఏళ్లుగా దొంగతనాలు, దోపిడీలు, గొడవలు, కొట్లాటలు, ఇతరులపై భౌతిక దాడులకు పాల్పడేవాడు. ఈ క్రమంలో అతనిపై హుస్సేనీఆలం పీఎస్‌లో రౌడీషీట్‌తో పాటు.. నగరంలో 37 కేసులు ఉన్నాయి. చెడు వ్యసనాలు, జల్సాలకు అలవాటుపడిన చోర్ అబ్బాస్ సులభంగా డబ్బు సంపాదనకు దొంగతనాలు దోపిడీలు చేస్తున్నాడు. ఈ క్రమంలో ఇటీవల మరో నలుగురు యువకులు మహ్మద్ సాధిక్, మహ్మద్ రిజ్వాన్, మహ్మద్ దస్తగిరి, మహ్మద్ సత్తార్‌ను తనతో చేర్చుకొని ముఠాగా ఏర్పడ్డాడు. రాచకొండ, హైదరాబాద్ కమిషనరేట్స్ పరిధిలోని నిర్మానుష్య, రద్దీ ప్రాంతాల్లో సెల్‌ఫోన్‌లను చోరీచేస్తున్నారు. ఎవరైనా ఎదురు తిరిగితే కత్తితో బెదిరించి పరారవుతున్నారు. ఇలా కొట్టేసిన సెల్‌ఫోన్‌లను రెయిన్ బజార్‌కు చెందిన షేక్‌అజహర్, అజ్జూకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. ప్రత్యేక నిఘా పెట్టిన పోలీసులు ఐస్‌సదన్, హుస్సేనీ ఆలం పోలీసులతో కలిసి 8 మందిని అరెస్టు చేశారు. వారి నుంచి 8 సెల్‌ఫోన్‌లు, ఒక కత్తి, ఆటోను స్వాధీనం చేసుకున్నారు.



పోలీసులు అరెస్టు చేసిన నిందితులు

చిన్ననాటి నుంచే ట్రాఫిక్ నిబంధనలను తెలుసుకోవాలి

కొత్తపేట, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): ప్రమాదాలను నివారించడానికి చిన్ననాటి నుంచే ట్రాఫిక్ నిబంధనలను తెలుసుకోవాలని రాచకొండ ట్రాఫిక్ ట్రెయినింగ్ ఇనిస్టిట్యూట్ (టీటీఐ) ఇన్‌స్పెక్టర్ అర్జున్ అన్నారు. మంగళవారం అల్మాస్‌గూడలోని ఓ ప్రైవేట్ స్కూల్‌లో చదివే 43 మంది విద్యార్థులు ఎల్బీనగర్ ట్రాఫిక్ కాంప్లెక్స్‌లోని రాచకొండ పిల్లల ట్రాఫిక్ శిక్షణ పార్కును సందర్శించారు. టీటీఐ సిబ్బంది వారికి సైనేజీ బోర్డుల్లోని నిబంధనల చిత్రాలను చూపించారు. వాహనాల ప్రయాణంలో, నడపడంలోనూ అప్రమత్తంగా ఉండలాని కోరారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ అర్జున్ మాట్లాడుతూ అతివేగంగా వాహనాలు నడపరాదని, జాగ్రత్తలను గుర్తుంచుకోవాని తెలిపారు. నిబంధనలు పాటించకపోతే, నిబంధనలు అతిక్రమిస్తే ప్రమాదాలు చోటు చేసుకుంటాయని యానిమషన్ చిత్రాలను చూపించారు. కార్యక్రమంలో టీటీఐ విశ్రాంత ఇన్‌స్పెక్టర్ అమరవర్ధన్‌రెడ్డి, ఏఎస్ఐ సోమ్‌నాథ్, రామారావు, సేఫ్టీ ట్రెయినర్ ప్రవీణ్, సిబ్బంది రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ ఉల్లంఘనులపై కఠినచర్యలు

ఎల్బీనగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు



సైలెన్సర్లు స్వాధీనం చేసుకున్న ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు తదితర అధికారులు

కొత్తపేట, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనులపై కఠినచర్యలు తీసుకుంటామని ఎల్బీనగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు హెచ్చరించారు. ఎల్బీనగర్ -దిల్‌సుఖ్‌నగర్ దారిలో మంగళవారం బైకు రైడర్లు విపరీతంగా శబ్దం వచ్చేలా నడిపారు. బుల్లెట్ బైకుల, స్పోర్ట్స్ బైకుల సైలెన్సర్స్ మార్చేసి బైకులను వేగంగా ప్రమాదకరంగా నడుపుతూ ప్రయాణికులను, ఇతర వాహనదారులను భయభ్రాంతులకు గురిచేయడంతోపాటు శబ్దకాలుష్యం చేశారు. ఎల్బీనగర్ జంక్షన్ వద్ద, కొత్తపేట చౌరస్తా వద్ద 24 మంది బైకు రైడర్లను పట్టుకుని బైకుల సైలెన్సర్లను మెకానిక్‌ల సహకారంతో తొలగించి, స్వాధీనం చేసుకున్నారు. రైడర్లకు జరిమానా విధించారు. ఈ స్పెషల్ డ్రైవ్‌లో అదనపు సీఐ నాగరాజు, ఎస్ఐలు రవికుమార్, కృష్ణ, మధుబాబు, శంకర్ సిబ్బంది పాల్గొన్నారు.